# మన(సీ)తత్వం




ఇచ్ఛాపురపు రామచంద్రం

కుని అదుపులో పెట్టుకోలేకపోతూ బయటకు కక్కుతున్నారు.

ఛీ ఛీ... ఏం బస్సులండీ యివి! మరో రూపాయో అర్థో పోయినా ఎక్స్‌ప్రెస్‌బస్సులోనే పోవాలి. అదయితే యీ పాటికి వైజాగు వెళ్ళిపోను.

"డ్రయివర్! మాకు బోలెడు అర్జెంటు పనులున్నాయి. త్వరగాపోనీ మహానుభావా!"

"అబ్బే! వాట్టి లంఖణాలబండి. మా వూరి పోతులబళ్ళునయం."

"ప్చ్ డ్రయివర్లుగా కుర్రాళ్ళనేస్తే ఉషారుగా పోతారు," పెదవి విరచాడో యంగ్‌మాన్. డ్రయివరు వీరిమాటలు వింటూనే ఉన్నాడు. కాని- యాక్సిలేటరు నొక్కలేదు. బస్సుస్పీడు పెంచలేదు. పైగా మందహాసమొకటి! మీలాంటివాళ్ళను చాలా మందిని చూశానులే అన్నట్లు.

"ఇంకా అగనంపూడే రాలేదు?"

"అగనంపూడెక్కడ? లంకెల పాలెం పొలిమేరల్లోనే ఉన్నాం." నిస్పృహాకంఠం.

బస్సు ఆగిపోయింది.

డ్రయివరు వెనుకనే సీట్లలో కూర్చున్న ఆత్రత మనుష్యులు నోరుతెరచి ఏదోఅనబోయి కూడా ఆగిపోయారు. కారణం...

ఎదురుగా రోడ్డుప్రక్కని ఓ బస్సుఆగి ఉంది. అక్కడ రాళ్ళు పేర్చబడి ఉన్నాయి. బస్సుచుట్టూజనం, వారిలో పోలీసులూ అధికారులూ కూడా ఉన్నారు. చూడగా అక్కడేదో యాక్సిడెంటు జరిగినట్లుంది కొంచెంసేపటి క్రితం. పాసింజర్లు కొందరు, దిగివెళ్ళిచూసి వచ్చారు, తేలినదేమిటంటే ఆ బస్సు క్రింద ఎవరో యువకుడు పడి చావు బ్రతుకులలో ఉన్నాడట.

ఈ బస్సు బయలుదేరింది.

డ్రయివరు సీటు వెనుక పాసింజర్లు సంభాషణలోకి దిగాడు.

"ఈమధ్య బొత్తిగా రాష్ డ్రయివింగ్ ఎక్కువై పోతూంది. పాపం ఆ యువకుడు...

"తాగేసి బస్సు నడిపితే యిలాగే ఉంటుంది, ఐనా ఏంకొంప మునిగిపోతున్నా దనో ఆ తొందర. చక్రంచేతిలోకివచ్చే సరికి వాళ్ళుమర్చిపోవడమే. తనమీదనే అందరిపాసింజర్ల ప్రాణాలూ ఆధారపడి ఉంటాయని గమనించరు..."

"అంతకీ, వేగమే మృత్యువు నిదానముగాపోవుము-అంటూ బోర్డులు పెడుతూనే ఉన్నారు గవర్నమెంటు. అది చదివే ఓపిక ఎక్కడిది మన డ్రయివర్లకి! నిష్కారణంగా ఓ ప్రాణం బలి ఐపోయింది. ప్చ్... మనదేశం బాగుపడదు."

"బండి దిగి మందుకేపోవాలో, మూడు ముక్కలాటకేపోవాలో. లేకపోతే ఎందు కంత కన్నూ మిన్నూ కానని తొందర?"

అన్నిమాటలూ డ్రయివరికి వినపడుతూనే ఉన్నాయి.

జాతిదూషణ-అతనికి కోపంతెప్పించడం లేదు. సరికదా అతను చిన్నగా నవ్వుకుంటున్నాడు.

"ఈ రోజుల్లో బస్సెక్కడమంటేనే భయమేస్తుంది—"

రియర్‌వ్యూ మిర్రర్ లోంచి కనపడేంత మేరకు ఆ మాట్లాడే మనుషుల ముఖాలు చూడాలని ప్రయత్నిచాడు డ్రయివరు.

వీళ్ళు మనుషులు !

వీళ్ళే మనుషులు !

నవ్వుకున్నాడు- మళ్ళీ మళ్ళీ.

బస్సుపరుగెడుతూంది- హద్దు మీరని వేగంతోనే. *


## రు. 10,000 విలువ గల బహుమతులు గెలుచుకోండి

నమూనా-మొత్తం 50

| | | | |
|---|---|---|---|
| 5 | 20 | 17 | 8 |
| 15 | 10 | 11 | 14 |
| 12 | 13 | 16 | 9 |
| 18 | 7 | 6 | 19 |

ప్రథమ బహుమతి: టెలివిజన్ సెట్టు. ద్వితీయ బహుమతి: టేప్ రికార్డర్/ఆటోమెటిక్ కెమెరా. కన్సోలేషన్ ప్రైజులు:రూ 280/- ఖరీదుచేసే ట్రాన్సిస్టర్ వంటివి సగం ఖరీదుకు అనగా రూ. 140/- లకు. రూ. 250/-విలువగల అమెరికా డిజైన్‌గల చీరలు తక్కువ ధరకు ఇవ్వబడతాయి.

**విక్రయ ప్రచారక పోటీ :**

ప్రమోటర్‌దే తుది నిర్ణయం. మా ఆఫీస్‌కు ప్రథమంగా చేరిన ఎంట్రీకి ప్రత్యేక బహుమతిగా రూ. 101/- నగదు ఇవ్వబడుతుంది ఒక తెల్లకాగితం పైని పైవిధంగా 16 గళ్ళు గీసుకొనండి. అడ్డంగా నిలువుగా మూలగా ఎటునుంచి కూడినా 38 వచ్చేట్లు 2 నుండి 17 వరకు గల అంకెలను వేయండి. ఒక్కొక్క అంకెను ఒకసారే ఉపయోగించాలి. గెల్చుకొన్న వారు, వారు గెల్చుకొన్న బహుమతిని అనుసరించి పోస్టేజి ప్యాకింగ్, ఖర్చులు భరించ వలసి ఉంటుంది. ఎంట్రీలు ఇంగ్లీసు లేక హిందీలోనే పంపండి.

*ముగింపు తేది : 15.5.77*

**EVA INTERNATIONAL**

P.B. 9429, DELHI-110051